ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



విడపనకల్లు మండలం హావళిగిలో మాట్లాడుతున్న వై.విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



కళ్యాణదుర్గంలో బ్రోచర్లను విడుదల చేస్తున్న నాయకులు

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి అపూర్వ స్పందన

విడపనకల్లు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ ం పని చేస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని హావళిగిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచు గీతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సంక్షేమంలో పరుగులు పెడుతోందన్నారు. గతంలో హామీలిచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. టీడీపీ నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే మీ ఇంటి ముందుకు వస్తారని, అలాంటి పగటి వేషగాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే జగన్ కావాలో లేక హామీలిచ్చి మోసం చేసే చంద్రబాబు కావాలో మీరే నిర్ణయించుకోవాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని పగటి వేషగాడు పయ్యావులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఒక్క హావళిగి గ్రామంలో నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.93 కోట్లు ప్రజలకు వివిధ పథకాల ద్వారా అందించామన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి కరణం భీంరెడ్డి, సర్పంచులు, రామాంజనరెడ్డి, ఎంపీటీసీలు రాజమ్మ, కళావతి, సొసైటీ చైర్మన్లు శ్రీరాములు, నరేంద్రరెడ్డి, కురుబ రాజశేఖర్, నాయకులు వడ్డే మడకశిర, బోయ భూమా మడకశిర, రఘురామయ్య, పాల్తూరు రాజశేఖర్, ఈఓఆర్డీ సత్యాబాబు, పంచాయతీ కార్యదర్శి సురేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉరవకొండ: మండలంలోని రాయంపల్లి గ్రామ సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ సుజాత, గ్రామ నాయకుడు ఎర్రిస్వామి రెడ్డి, పార్టీ మండల రూరల్ అధ్యక్షుడు సుంకన్న, పట్టణ అధ్యక్షుడు ఏసీ ఎర్రిస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, ఎంపీటీసీలు ఈడిగప్రసాద్, అంగదాల ఆంజి, వడ్డే ఆంజినేయులు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి వణికేరి మహేష్, వీఆర్‌ఓ భాస్కర్ పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని కరుట్లపల్లిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబుళమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఓబుళమ్మ, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ అధ్యక్షురాలు నిర్మలమ్మ, ఎంపీపీ నారాయణరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, సొసైటీ చైర్మన్ గంగాధర్,మాజీ సర్పంచ్ రామాంజనేయులు,నాయకులు శంకరయ్య, అక్కులప్ప ,యూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండంలోని కాలువపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, సర్పంచ్ ఎండీ పెద్దన్న, రాష్ట్ర నాయకుడు త్రిలోక్‌రెడ్డి, ఎంపీటీసీ అంజినమ్మ, మాజీ సర్పంచ్ తిమ్మన్న, మండల కమిటీ సభ్యులు ఫక్రుద్దీన్, శ్రీనివాసరెడ్డి, క్రిష్టారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బీమిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

- **వజ్రకరూరు** మండలంలోని పీసీ ప్యాపిలి గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్‌జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు జ్యోతిబాయి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, ఎంపీపీ రమావత్‌దేవి, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కిష్టప్ప, ఎస్టీసెల్ అధ్యక్షుడు చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రంగప్ప, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అయ్యన్న, తిప్పారెడ్డి, శరణప్ప సంజీవ పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని వడ్రహొన్నూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ హొన్నే మల్లికార్జున, ఎంపీటీసీ అరుణ్ కుమార్, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మెన్ భీమన్న, సచివాలయాల మండల కన్వీనర్ మురారి, ఎర్రిస్వామి, బసప్ప, గోవిందరాజులు, కరెన్న, బచ్చలప్ప, జనార్దన, శాంతన్న, ఉమాపతి పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకుడు లోకేష్, వైస్ ఎంపీపీ రమేష్ మాజీ సర్పంచ్ కోటేశ్వరరెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రామాంజినేయులు, వీరన్నగౌడ్, వంశీ పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని యర్రగుంట గ్రామ సచివాలయం-1లో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంత్రకాయల వన్నూరప్ప, నాయకులు కెనిగుంట రామిరెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని కనుకూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామరావు , సర్పంచ్ కావేరి, మాజీ సర్పంచ్ హనుమతగౌడ్, నాయకులు హరినాథ రెడ్డి, పోస్ట్ రామకృష్ణ, చౌడప్ప, ప్రహ్లాద పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని రాళ్లఅనంతపురం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బీమేష్, సర్పంచ్ అమర్, మాజీ సర్పంచ్ ఆదెప్ప, సచివాలయ కన్వీనర్ రవి ,పంచాయతీ కార్యదర్శి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ఈస్ట్‌కోడిపల్లి పంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మారుతమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజినేయులు, ఈఓఆర్‌డి బాలాజీ, సచివాలయ కన్వీనర్లు వన్నప్ప, చిత్తయ్య, నాయకులు మల్లి, లక్ష్మీనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి

రాయదుర్గంటౌన్ సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియాలో గల 10వ సచివాలయం, 15, 16 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ బోర్డును కౌన్సిలర్లు మల్లెపూల మమత, శ్రీలక్ష్మిలతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పార్టీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు, వారు ఇన్‌చార్జ్‌లు, సచివాలయ కన్వీనర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: వార్డుల్లో సంక్షేమం...అభివృద్ధిని చూసి...మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆదరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మర వీధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్ లక్ష్మన్న, సచివాలయాల కన్వీనర్ అర్చన, మెప్మా పట్టణాధ్యక్షురాలు హేమ, వక్ఫ్ బోర్డు సభ్యుడు షేక్షావలి, అంజి, గణేష్‌లతో పాటు నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉరవకొండ మండలం రాయంపల్లిలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు



కణేకల్లు మండలం యర్రగుంటలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్‌లో సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న నాయకులు



బెళుగుప్ప మండలం కాలువపల్లిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ పెద్దన్న

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ పథకాలు అందజేస్తూ సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొనకొండ్ల గ్రామ సచివాలయం-3 పరిధిలో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ ప థకాలు, ప్రజలకు జరిగిన మేలు వివరిస్తూ బుక్‌లెట్ అందజేశా రు. ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్క రించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. జగన్ పాలన రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిలా నిలిచి పోతుందన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పథకాలు అందజేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొనకొండ్ల సంజప్ప, మాజీ సర్పంచు దాసరి గోవిందు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రంగనాథ్‌యాదవ్, బీసీ సెల్ కార్యదర్శి చైతన్యకుమార్, సచివాలయ కన్వీనర్లు వడ్డె లి ంగరాజు, వాలీకి గోవిందు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కొనకొండ్లలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

కులగణన సర్వే పక్కాగా చేపట్టాలి

రాయదుర్గంటౌన్/రూరల్/బ్రహ్మసముద్రం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వేలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పక్కాగా చేపట్టే బాధ్యత సచివాలయ సిబ్బంది, వలంటీర్లపై ఉంటుందని సర్వే డివిజనల్ నోడల్ అధికారి శంకర్ సూచించారు. ఈ నెల 27 నుంచి డిసెంబర్ 3 వరకు జరిగే కులగణన సర్వేకు సంబంధించి పట్టణంలోని 18 సచివాలయాల పరిధిలోని సిబ్బంది, వలంటీర్లకు డ్వామా హాల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారితోపాటు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి సలహాలు, సూచనలు అందజేశారు. సర్వే విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం కులగణన సర్వేపై డీఎల్‌డీఓ ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు చేసే కులగణన సర్వేను పంచాయితీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా బ్రహ్మసముద్రం ఎంపీడీఓ కార్యాలయంలో కుల గణన సర్వే పై సచివాల సిబ్బంది, వలంటీర్లకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ దాసానాయక్, ఏఓ నంద కిశోర్, పంచాయతీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ ఇస్తున్న డీఎల్‌డీఓ శంకర్

ఘనంగా సత్యసాయిబాబా జయంతి

ఉరవకొండ: పట్టణంలోని దివ్యక్షేత్రంలో గురువారం బాబా 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాతి గుండు వద్ద బాబా విగ్రహానికి విశేష పూజలు చేశారు. ప్రత్యేక భజన మండలితో బాబా సంకీర్తనలు, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. అనంతరం అన్నదానం చేశారు.

బెళుగుప్ప: మండలంలో భగవాన్ సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలను గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యసాయి భజన మందిరంలో సత్యసాయి సేవా సమితి మండల సేవాకమిటీ సభ్యులు, భక్తులతో స్వామి పాదుకలు, స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. సత్యసాయిని స్మరిస్తూ ప్రార్థనలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నారాయణసేవ కార్యక్రమం చేపట్టారు.

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల గ్రామానికి చెందిన సత్యసాయి కార్మికులు జయన్న, భీమేష్ ఆధ్వర్యంలో గురువారం సత్యసాయి జయంతి వేడుకలు నిర్వహించారు. సత్యసాయి చిత్రపటం ఎదుట చిన్నారులచే కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో 200 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సాయంత్రం ట్రాక్టర్‌లో సత్యసాయిబాబా చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సత్యసాయి కార్మికుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బెళుగుప్ప: పశువులకు సంబంధించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారి రమేష్ సూచించారు. గురువారం మండలంలోని బెళుగుప్పలో గొర్రెల కాపరులకు ఉచితంగా సీజనల్ వ్యాధుల నివారణ మందులు, ద్రవ రసాయనాలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే బ్రాహ్మణపల్లిలో కోళ్లకు కొక్కెర తెగులు వ్యాప్తి చెందడంతో సిప్రోఫ్లోక్వాసిన్, లివర టానిక్‌లను కోళ్ల పెంపకందారులకు అందించారు.

చిరుత సంచారంతో బెంబేలు

కుందుర్పి: కుందుర్పి పరిసర ప్రాంతాల్లో రెండు రోజులుగా చిరుత సంచరిస్తోంది. దీంతో రైతులు, పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గురువారం సీరుగంటి బసవరాజు వ్యవసాయ క్షేత్రంలో పంటకు నీరు పెడుతుండగా చిరుత కనిపించింది. కెంచంపల్లి సమీపంలో నాలుగు రోజుల క్రితం రైతు ఈరన్న గొర్రెను, రైతు రామాంజి గేదెను చంపినట్లు బాధితులు తెలిపారు. పొలాల్లోకి వెళ్లేందుకు భయంగా ఉందన్నారు. చిరుత సంచారంపై అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

గణిత శాస్త్రంపై అవగాహన

రాయదుర్గం రూరల్: మండల పరిధిలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అధ్యక్షతన గురువారం ఎస్వీ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డి.శోభాలత గణితశాస్త్రంపై అవగాహన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై భయం వీడాలన్నారు. నిరంతర అభ్యాసం ఉంటే గణిత పరీక్షల్లో వందకు వంద మార్కులు సంపాదించడం సులభతరమన్నారు. విద్యార్థులు మెలకువలు పాటించి గణితంపై పట్టు సాధిస్తే ఇస్రో , డిఫెన్స్, ఎన్జీఐ, ఓఎన్జీసీ మొదలైన సంస్థల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ప్రిన్సిపాల్ రఘురామమూర్తి, గణితశాస్త్ర ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, అధ్యాపకులు గురుమూర్తి, ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి.నారాయణ పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగనన్న' రెండో షెడ్యూల్

రాయదుర్గం రూరల్: మండలంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం రెండో విడత షెడ్యూల్ విడుదల చేసినట్లు గురువారం అధికారులు తెలిపారు. ఈ నెల 24న బీఎన్ హళ్లి, 28న జుంజురాంపల్లి, 29న మల్లాపురం, 30న వేపరాల సచివాలయాల్లో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

వాహనాల వేలం

కళ్యాణదుర్గం రూరల్: మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను గురువారం కళ్యాణదుర్గం సెబ్ స్టేషన్ ఆవరణలో వేలం వేశారు. పది వాహనాలను వేలం వేయగా.. ఎనిమిది వాహనాలకు రూ. 2,79,660 ఆదాయం వచ్చిందని సెబ్ సీఐ సోమశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వంద రోజుల పని కల్పించండి

కూడేరు: ఉపాధి పథకం ద్వారా ప్రతి కుటుంబానికీ వంద రోజులుపని కల్పించాలని ఏపీడీ విజయలక్ష్మీ ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కూలీలకు పనుల కల్పనపై ఉపాధి సిబ్బందితో ఆమె సమీక్ష నిర్వహించారు. పథకం ద్వారా ఎక్కువగా పండ్ల తోటల పెంపకం సాగు చేయించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీల కుటుంబాలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు మంజూరైన ప్రతి రైతు పొలంలో ఫారంపాండ్ తవ్వుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ తులసీ ప్రసాద్, ఈసీ రవి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

రాయదుర్గంటౌన్: మోదీ సర్కారు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు ముఖ్యంగా రైల్వేల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని రైల్వేస్టేషన్ ఎదుట అరగంటపాటు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఈ-బైక్ దగ్ధం

రాయదుర్గం టౌన్: ఇంటి ఆవరణలో ఉంచిన ఎలక్ట్రిక్ బైక్ (ఈ-బైక్) నుంచి మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. వివరాలు.. రాయదుర్గంలోని లక్ష్మీబజార్‌కు చెందిన బండి భీమసేన రెండేళ్ల క్రితం గుంటూరు నుంచి వీఈడీ కంపెనీకి చెందిన ఈ-బైక్‌ను కొనుగోలు చేశారు. గురువారం మధ్యాహ్నం ఇంటి ఆవరణలో బైక్‌ను నిలిపి లోపలకు వెళాడు. అదే సమయంలో బైక్ నుంచి మంటలు ఎగిసి పడడంతో.. మంటలు అదుపు చేసేలోపు బైక్ పూర్తిగా కాలిపోయింది. కాగా మంటలు వ్యాపించేందుకు కారణాలు తెలియాల్సి ఉంది.

క్లుప్తంగా

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, వ్యాయామ ఉపాధ్యాయుడు

రాయదుర్గం రూరల్: 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే అండర్- 14 నెట్‌బాల్ పోటీలకు 74 ఉడేగోళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికై నట్లు హెచ్ఎం ఫణీంద్రనాథ్ , వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజినేయులు తెలిపారు. అండర్- 14 బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థులు కె.ఖుషి, బాలుర విభాగంలో సి.కరణ్ దేవరాజ్ జిల్లా జట్టు తరుపున విజయవాడ మేరీ స్టెల్లా కళాశాలలో జరిగిన క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచారన్నారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల హెచ్ఎంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయలు విద్యార్థులను అభినందించారు. డిశంబర్‌లో న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో విజేతలుగా నిలవాలని వారు ఆశీర్వదించారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు

ఉరవకొండ: మండలంలోని రాకెట్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిది మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు షకీలా భాను, పీడీ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జరిగిన అండర్-17 స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జిల్లా తరపున 24 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా జట్టులో తమ పాఠశాలకు చెందిన నలుగురు బాలురు, నలుగురు బాలికలు అద్భుత ప్రతిభ చూపి పతకాలు సాధించారన్నారు. ఇందులో పుష్పలత అనే విద్యార్థిని జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఆ విద్యార్థిని డిసెంబర్ 17న మహరాష్ట్రలోని లాతూరు జిల్లా ఉద్గిరిపట్నంలో జరిగే జాతీయ స్థాయిపోటీల్లో పాల్గొంటుందన్నారు.

ఖోఖో పోటీలకు ఎంపిక



ఎం. భరత్

బొమ్మనహాళ్: ఖోఖో అసోసేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని దర్గాహొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. భరత్ ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బసవేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.హాలీమా, కృష్ణ గురువారం తెలిపారు. గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఈనెల 25, 26, 27వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విద్యార్థి పాల్గొంటారన్నారు. ఎం.భరత్ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి, దర్గాహొన్నూరు పేరు నిలపాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆకాంక్షించారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో డిసెంబర్ 1న జరుపుకునే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం అధ్వర్యంలో రైడ్స్ కళ్యాణదుర్గం సంస్థ ఆధ్వర్యంలో పోటీలు కొనసాగాయి. ఈసందర్భంగా ఐసీటీసీ కంట్రోలర్ రవిప్రసాద్, రైడ్స్ ప్రాజెక్టు మేనేజర్ మహేష్ మాట్లాడుతూ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారిని జిల్లాస్థాయిలో నిర్వహించే ముగ్గుల పోటీలకు ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో రైడ్స్ సభ్యులు కిరణ్‌కుమార్, షకీలా, మౌనిక పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాటం



బృందావన కోలాటం ఆడుతున్న మహిళలు

ఉరవకొండ: మండలంలోని పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో రాష్ట్ర ప్రభుత్వం సనాతన హిందూ ధర్మ పరిరక్షణార్థం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా గురువారం ఉరవకొండకు చెందిన లలితా మాస్టర్ బృందం వారిచే బృందావన కోలాటం నిర్వహించారు. ఉదయం స్వామికి విశేష పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం భూదేవి, శ్రీదేవి సమేత లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ చేశారు. అనంతరం ఈఓ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మహిళా కళాకారులతో బృందావన కోలాటం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన భక్తులు కోలాటం, ఇతర నృత్యాలను ఆసక్తిగా తిలకించారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

కూడేరు: మండలంలోని మరుట్ల-2 సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ సభ్యురాలు ఓబుళమ్మ, ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి హాజరవుతారన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

సీఐ బాధ్యతల స్వీకరణ



సీఐ నాగరాజు

కళ్యాణదుర్గం: రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్. నాగరాజు గురువారం కళ్యాణదుర్గంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న కె.శ్రీనివాసులు బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో కడప వన్ టౌన్ సీఐగా పనిచేస్తున్న ఎన్. నాగరాజును ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. నియోజకవర్గంలో పేకాట, మట్కా, జూదంపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అంతకు ముందు రూరల్ ఎస్ఐ సుధాకర్‌తో పాటు పలు స్టేషన్ల ఎస్ఐలు సీఐను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎస్ఐగా సాయినాథ్



కుందుర్పి: ఎస్ఐగా గురువారం సాయినాథ్ బాధ్యతలు చేపట్టారు. కుందుర్పిలో 20రోజులు పనిచేసిన ఎస్ఐ ఎరిస్వామి వివిధ కారణాలతో జిల్లా కేంద్రానికి వెళ్లారు.దీంతో తాడిపత్రి టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న సాయినాథ్‌ను ప్రభుత్వం కుందుర్పి ఎస్ఐగా నియమించింది. నూతన ఎస్ఐ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు మండలమైన కుందుర్పిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



ఎంపీపీని సత్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు, అధికారులు

ఉరవకొండ: మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఈఓ గౌస్‌సాహెబ్ తెలిపారు. గురువారం ఉరవకొండ మేజర్ పంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. వార్డుల్లో డ్రైనేజీలు, రోడ్లు, పిస్టన్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఇందుకు సర్పంచ్ స్పందిస్తూ వార్డుల్లో సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. అలాగే పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నూతన ఎంపీపీ నరసింహులును సర్పంచ్, ఉపసర్పంచ్, ఈఓల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు షాహెనాజ్, భాను,శర్మాస్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారులు 1) సొంబన్న గారి మారెన్న 2) సొంబన్న గారి గురుశాంతప్ప, బూదగవి గ్రామం, ఉరవకొండ మండలం అనువారు క్రిందకనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై, **ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు** నందు వారి ఆస్తి భాగపరిష్కారం కొరకు **O.S.No. 138/2023,** 1) సొంబన్న గారి నాగమ్మ 2) సొంబన్న గారి నాగభూషణ 3) సొంబన్నగారి చంద్రప్ప, బూదగవి అనువారిపై దావా దాఖలు చేసివున్నారు. కోర్టులో దావా పెండింగ్‌లో ఉండగా పై పేర్కొన్న ముగ్గురూ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నారు. క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై పై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా ఎలాంటి క్రయ విక్రయాలు, లావాదేవీలు జరిపినా అవి చెల్లనేరవని, అటువంటి వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

అనంతపురము రెవిన్యూ డివిజన్ ఉరవకొండ సబ్ రెవిన్యూ డివిజన్, బూదగవి గ్రామపొలంలోని ఆస్తి వివరాలు

1) సర్వే నెం. 332, విస్తీర్ణం ఎకరాలు 11.75 సెంట్లు. చెక్కుబంది : తూర్పు : బోడి పామన్న వారి కుమారుల భూమి, పడమర : రాజేశ్వరి గారి భూమి, ఉత్తరం : చిన్న అంజినయ్య గారి భూమి, దక్షిణం : రస్తా.

2) సర్వే నెం. 329-బి, విస్తీర్ణం ఎకరాలు 01.83 సెంట్లు. ఇందుకు చెక్కుబంది : తూర్పు : బళ్ళారి కుల్లాయప్ప భూమి ; పడమర : రవి భూమి ; ఉత్తరం : రస్తా ; దక్షిణం : బోడి పామన్న మరియు అతని కుమారుల భూమి.

రాచిమల్లు హరినాథరెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్ : 9440333454
ఎ. రామమోహన్, న్యాయవాది, ఉరవకొండ. సెల్ : 8106371019